గంజాయిపై ఉక్కుపాదం

- బస్సుల్లో తరలిస్తున్నారనే సమాచారంతో అప్రమత్తం
- మెట్‌పల్లి బస్టాండ్‌లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు

కార్గోలో వచ్చిన పార్సిళ్లను తనిఖీ చేస్తున్న బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు

మెట్‌పల్లి, ఆగస్టు 25: యువత, విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేస్తున్న గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మహారాష్ట్ర నుంచి జగిత్యాల జిల్లాకు గంజాయి చేరవేస్తున్నారనే సమాచారంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎస్పీ ఆదేశాలతో డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మెట్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో, రద్దీగా ఉన్న ప్రదేశాల్లో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు చేపట్టారు. బస్టాండ్‌లో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు, ప్రయాణీకుల బ్యాగులు, కార్గోలో వచ్చిన పార్సిళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డీఎస్పీ విలేకరులతో మాట్లాడారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమకు వచ్చిన సమాచారంతో తనిఖీలు చేపట్టామని, ఏమి దొరకలేదన్నారు. పట్టణంలోని యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని కోరారు. కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి ఎస్ఐలు అనిల్, కిరణ్‌కుమార్, చిరంజీవి, రాజు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

కోరుట్ల: నవజ్యోతి పాఠశాలలో..

విద్యా సంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

జగిత్యాల/కోరుట్ల, ఆగస్టు 25: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, జ్యోతి హైస్కూల్‌లో ఆదివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మానస పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు, డైరెక్టర్లు శ్రీధర్‌రావు, హరిచరణ్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయులు, జ్యోతి డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనికారావు, అజిత, రజిత విద్యార్థులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని నవజ్యోతి, రైజింగ్ హైస్కూల్‌లో చిన్నారులు గోపిక, కృష్ణుడి వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల నిర్వాహకులు సుజాత, సుకుమారన్, కుడెల లిఖిత, రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వేదికపై ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, తదితరులు

మున్నూరుకాపు సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

జగిత్యాల టౌన్/అర్బన్, ఆగస్టు 25: రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు సంఘ ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ. 50 కోట్లు కేటాయించిందని ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన మున్నూరుకాపు సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రభుత్వ విప్‌లతో పాటు ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్నూరుకాపు కులస్తులకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ లేక ఖాళీగా ఉన్న ప్లాట్‌ఫాం

ట్రాన్స్‌ఫార్మర్ తొలగించారు.. బిగించడం మరిచారు..

మల్యాల, ఆగస్టు 25: మల్యాల మండలం ముత్యంపేట గ్రామ శివారులోని ఎస్ఎస్-నంబర్ 12 గల 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏడాది క్రితం చెడిపోగా మరమ్మతుల కోసం అధికారులు మల్యాలకు తీసుకెళ్లారు. తిరిగి దాని స్థానంలో కొత్తది అమర్చలేదు. దీని పరిధిలో సుమారు 4 వ్యవసాయ కనెక్షన్లు ఉండగా, మరో లైన్‌కు మార్చారు. ట్రాన్స్‌ఫార్మర్ ప్లాట్‌ఫాం చుట్టూ ఏపుగా గడ్డి పెరగడంతో ఆదివారం స్థానికులు గమనించగా విషయం వెలుగులోకి వచ్చింది. కాగా, ఈ విషయమై మల్యాల విద్యుత్ ఏఈఈ దయానందంను 'నమస్తే' సంప్రదించగా, తాను ఇటీవల బదిలీపై వచ్చానని, గతంలో పనిచేసిన అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతుల కోసం తీసుకువచ్చి, ఇప్పటి వరకు బిగించలేదని తెలిపారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించాలని రైతులు కోరుతున్నారు.

బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలి

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న భూ నిర్వాసిత రైతులు

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 25: జాతీయ రహదారి 63 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించాలని నిర్వాసిత రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి భూ నిర్వాసిత రైతులు వినతిపత్రం సమర్పించారు. రహదారి విస్తరణలో విలువైన భూములు కోల్పోతున్నామని, బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి తమ నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బహిరంగ మార్కెట్ ధర చెల్లించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నిర్వాసిత రైతులు మారు మురళీధర్‌రెడ్డి, నాగులపెల్లి చిన్నగంగారెడ్డి, సార్ల రవి, సుర్కంటి నర్సారెడ్డి, నీలి గంగారెడ్డి, సార్ల శ్రీనివాస్, బడాల చిట్టి, మంతెన ప్రవీణ్, సంటి కిషన్, పెద్దగంగారెడ్డి, నరేశ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన

సారంగాపూర్, ఆగస్టు 25: నేపాల్‌లో ఇండియా-నేపాల్ మధ్య శనివారం జరిగిన కబడ్డీ పోటీల్లో సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన రామగిరి సిద్ధు ప్రతిభ చూపి ద్వితీయ బహుమతి సాధించాడు. సిద్ధును ఆదివారం గ్రామస్తులు, నాయకులు అభినందించారు.

ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, ఆగస్టు 25: సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన పంగ విజయ్, బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన జక్కినపెల్లి శ్రీనివాస్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదివారం దవాఖానకు వెళ్లి విజయ్, శ్రీనివాస్ రావును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 25: మండలంలోని ఎర్దండి గ్రామ శివారులో ఆదివారం పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. వారి వద్దనుంచి రూ.2800 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల ఆగస్టు 25: జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ఆదివారం మహాశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజల్లో ఆలయ అర్చకుడు గుంటి జగదీశ్వర్, ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, ఆగస్టు 25: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చీటి రాంచందర్ రావు ఆదివారం మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ పరామర్శించారు. అలాగే, వెల్దుర్తి గ్రామానికి చెందిన లింగంపల్లి రాజం, రంగు తిరుపతి గౌడ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆమె వెంట మాజీ ప్రజాప్రతినిధులు బుర్ర ప్రవీణ్‌గౌడ్, ప్రకాశ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ సదాశివ రావు, నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వర్ రావు, శాంతారావు, మహేశ్, రాంరెడ్డి తదితరులున్నారు.

ఏజీఎం ధనుంజయ్‌కు పూర్ణకుంభ స్వాగతం పలుకుతున్న ఈవో, అర్చకులు

అంజన్నను దర్శించుకున్న దక్షిణ మధ్య రైల్వే ఏజీఎం

మల్యాల, ఆగస్టు 25: కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆదివారం దక్షిణ మధ్య రైల్వే ఏజీఎం (ఐఆర్‌టీఎస్) ధనుంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఏజీఎంకు ఆలయ ఈవో రామకృష్ణారావు, ప్రధాన అర్చకుడు వకుళాభరణం రఘు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారికి ఏజీఎం ధనుంజయ్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాకార మండపంలో స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటూ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణ, ఆలయ పర్యవేక్షకుడు హరిహరనాథ్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

కథలాపూర్, ఆగస్టు 25: కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన మారెల్లి భాస్కర్(30) ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భాస్కర్ మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో గ్రామాల్లో తిరుగుతుండే వాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం తన ఇంటి సమీపంలో పడేసిన డబ్బాలోని పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు గమనించి వెంటనే జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. భాస్కర్ మేన మామ బండి బాస నరేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

సభ్యత్వ నమోదు

కోరుట్ల, ఆగస్టు 25: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ రావు, నాయకులు గంగారెడ్డి, డాక్టర్ రఘు, బోగ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

జగిత్యాల రూరల్, ఆగస్టు 25: జగిత్యాల-కోరుట్ల ప్రధాన రహదారిపై ఆదివారం కారు బోల్తా పడింది. కోరుట్ల నుంచి జగిత్యాలకు వస్తున్న కారు చలిగల్ శివారులో అదుపుతప్పి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. చెట్ల పొదల పక్కనే వ్యవసాయ బావి ఉండగా త్రుటిలో ప్రమాదం తప్పింది. మరో వైపు కారు బోల్తాపడిన సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో కారులో ఉన్న ముగ్గురు ప్రమాణికులు క్షేమంగా బయటపడ్డారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.

NT- 326217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

నూతన కార్యవర్గం

రాయికల్: శ్రీనవదుర్గా సేవా సమితి సభ్యులు

జగిత్యాల, ఆగస్టు 25: జగిత్యాల పట్టణ పూసల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేని కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జీవన్‌కుమార్, కోశాధికారిగా సుంకరి దిలీప్, ఉపాధ్యక్షుడిగా చేని చిన్న తిరుపతి, సహాయ కార్యదర్శిగా పన్నీరు వేణుగోపాల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి చేని తిరుమలేశ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాయికల్, ఆగస్టు 25: రాయికల్‌లోని మార్కండేయనగర్ శ్రీనవదుర్గా సేవా సమితి నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంట్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా మోర చైతన్య, ఉపాధ్యక్షులుగా జోపువర్ మాధవ్, శ్రీరాముల సాయికిరణ్, సంయుక్త కార్యదర్శులుగా బూర్ల గోపి, మానాల రాము, కోశాధికారి సంగ రాము, సంయుక్త కోశాధికారులుగా అంకం శ్రీకాంత్, అనుమల్ల సాయి, ప్రచార కార్యదర్శిగా బొమ్మకంటి నవీన్, ప్రచార సభ్యులుగా మ్యాకల భాను, భీమనాతి రాహుల్, గట్టు నవీన్‌కుమార్, నూతహరి విజయ్, నరంశెట్టి మనోజ్, బూర్ల గణేశ్, సుంటిగీకర్ భారత్, పెరుమల్ల శేఖర్, గౌరవ సలహాదారులుగా ముంజ సుజీత్, గొల్లవత్తిని భారత్, గట్టు వినయ్, సాంబారు రంజిత్, సురేశ్, చిట్యాల భూమేశ్ ఎన్నికయ్యారు.

యమధర్మరాజు ఆలయంలో భరణి నక్షత్ర పూజలు

ధర్మపురి, ఆగస్టు 25: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనుబంధ ఆలయం యమధర్మరాజు ఆలయంలో ఆదివారం భరణి నక్షత్రం సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

బీర్‌పూర్ పెద్దగుట్టపై వరదపాశం

సారంగాపూర్, ఆగస్టు 25: బీర్‌పూర్ పెద్దగుట్టపై గల లక్ష్మీనర్సింహస్వామికి ఆదివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సాయంత్రం స్వామి వారికి వరదపాశం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పండితులు పెద్ద సంతోష్‌కుమార్, మధుకుమార్, చిన్న సంతోష్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

పెద్దగుట్టపై వరదపాశం నిర్వహిస్తున్న వేద పండితులు

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

కేక్ కట్ చేస్తున్న సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు

కొడిమ్యాల, ఆగస్టు 25: కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు పుట్టిన రోజు వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేశారు. రాజనర్సింగరావుకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, ఆగస్టు 25: లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చీటి రాంచందర్ రావు ఆదివారం మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన బిరుదుల కిష్టయ్య మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట నాయకులు సత్తిరెడ్డి, దనేశ్వర్ రావు, అజిత్ రావు, రాజేశ్, బుర్ర ప్రవీణ్ గౌడ్, శాంతారావు, రవీందర్ రావు, బందెల శేఖర్, కుడుకల లక్ష్మణ్, శ్రీనివాస్ రావు, వెంకట్‌రావు, శేఖర్, నరేశ్ తదితరులున్నారు.

నర్సన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు



భరణి నక్షత్ర పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, ఆగస్టు 25: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న విప్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్ఛరణలతో పూజలు నిర్వహించి, ఆశీర్వదించారు. అలాగే, యమధర్మరాజు ఆలయంలో నిర్వహించిన భరణి నక్షత్ర పూజలు చేయగా, విప్ హాజరయ్యారు. అనంతరం ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఓ భక్తుడు అందించిన రూ. 2 లక్షల విలువైన రెండు వాటర్ కూలర్లను ప్రభుత్వ విప్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం

కోరుట్ల, ఆగస్టు 25: పట్టణంలోని ఏజేఎం కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మెమోంటోలు, ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ అలీ ఫౌండేషన్ సభ్యులు మహ్మద్ మసూద్ అలీ అక్బర్, ఇక్బాల్ అలీ, యూసుఫ్ అలీ, మౌలానా అహ్మద్ అబ్దుల్లా ఖాస్మీ, నాయబ్ తహసీల్దార్ ఖదీర్ పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

ఇబ్రహీంపట్నం, ఆగస్టు, 25: రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల పంట రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి పట్టణంలోని పాతబస్టాండ్‌లో ఈనెల 28న అఖిల పక్ష రైతు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం నాయకుడు బద్ధం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతు సంఘం నాయకులు మామిడి నారాయణరెడ్డి, పాపన్న, నర్సారెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండలో వృద్ధురాలి హత్య

కొడిమ్యాల, ఆగస్టు 25: కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలో కసార్ల లస్మవ్వ(75) ఆదివారం హత్యకు గురైంది. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం... గొల్లపల్లి మండలం గుట్టపల్లికి చెందిన కసార్ల లస్మవ్వ ఆరేళ్లుగా కొడుకు కూతురు అయిన నల్లగొండకు చెందిన యమున ఇంట్లో ఉంటున్నది. ఈ క్రమంలో ఆదివారం తన మనుమడు సురేశ్ (కొడుకు కొడుకు) నల్లగొండకు వచ్చి గొడవ పడ్డాడు. మాటామాట పెరిగి కర్రతో బాదాడు. తీవ్రంగా గాయపడిన లస్మవ్వను దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. యమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు.

బాల్య మిత్రుడికి ఆర్థిక చేయూత

కోరుట్ల, ఆగస్టు 25: మోహన్‌రావుపేటకు చెందిన కేసరి శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న పదో తరగతి మిత్రులు రూ. 47, 200 సేకరించి, ఆదివారం అందజేశారు.

ఆర్థిక సాయం

మల్యాల, ఆగస్టు 25: ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల గంగాధర్ ఇటీవల మృతిచెందాడు. కాగా, పదో తరగతి మిత్రులంతా కలిసి రూ. 23,516 సేకరించి, ఆదివారం గంగాధర్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు మల్యాల గణేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

కోర్టు కాంప్లెక్స్ నిధుల కోసం వినతి

మెట్‌పల్లి, ఆగస్టు 25: మెట్‌పల్లి పట్టణంలో కోర్టు సముదాయ భవనం (కాంప్లెక్స్) నిర్మాణానికి నిధులు కేటాయించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌లో ఆదివారం కలిసి విన్నవించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

బీఎల్వో విధుల నుంచి మినహాయించాలి

మల్లాపూర్, ఆగస్టు 25: బీఎల్వో విధుల నుంచి తమను మినహాయించాలని కోరుతూ ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీధర్, ప్రధాన కార్యదర్శి నరేశ్, నాయకుడు శ్రీధర్, తదితరులున్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక చేయూత

మారుతీనగర్, ఆగస్టు 25: పట్టణానికి చెందిన నిరుపేద గుంటుక ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమయ్యాడు. ప్రసాద్ కుటుంబానికి మెట్‌పల్లి పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం ఆదివారం రూ.5116 అందజేశాడు. ఆయన వెంట పద్మశాలీ సంఘం సభ్యులు బేతు భాస్కర్, వేణుగోపాల్, రాంపెల్లి శ్యాం, మ్యాన సతీశ్, నాగరాజు, లక్ష్మణ్, మచ్చేందర్ తదితరులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ఆగస్టు 25: భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన చెన్నమనేని రవీంధర్‌రావు, ఆర్మూరి లక్ష్మి, కే నరేశ్, మల్యాల సత్తమ్మ, మండల కేంద్రానికి చెందిన లింగాల వనిత, రంగాపూర్‌కు చెందిన అయిల్నేని షర్మిలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, ఆదివారం లబ్దిదారులకు కాంగ్రెస్ నాయకులు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేశ్, నిజామొద్దీన్, గంగారాజం, నాయకులు భీమయ్య, రఘు, ప్రశాంత్, సంజీవ్, ప్రభాకర్, స్వామిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌గౌడ్, మనోజ్, కిషన్, రాము, రవి, ప్రవీణ్, పెద్ది రాజం, ప్రమోద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బఫర్ జోన్ల పరిరక్షణపై సర్కారు దృష్టి: ఎమ్మెల్సీ

జగిత్యాల, ఆగస్టు 25: జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువులు, కుంటల బఫర్‌జోన్ల పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ దిశగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో హైడ్రా ఏర్పాటు చేసిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. నాలాలు, చెరువులు, కుంటల ఆక్రమణతో వరదనీరు జంట నగరాలను ముంచెత్తుతున్నదని, ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పర్యావరణ ప్రేమికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. జగిత్యాలలో ఆదివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోనూ అన్ని పట్టణాల్లోనూ ఆక్రమణలు పెరిగాయని, ఈ పరిస్థితుల్లో హైడ్రా లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయడమో, హైడ్రా పరిధిని విస్తరించాలని కోరారు. ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, అక్రమణల తొలగింపుపై ప్రజలు హర్షం వ